పత్రికాప్రకటన కాకినాడ నవంబరు 18, 2019.

స్పందన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు, ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

స్పందన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు అధిక సంఖ్యలో అర్జీదారులు హాజరై జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ, జెసి-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, బిసి కార్పొరేషన్ ఇడి ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మిలకు తమ అర్జీలను అందజేసారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ వివేకానంద హాలులో స్పందన ప్రజాఫిర్యాదులు పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుండి అర్జీదారుల హాజరై తమ అర్జీలు, ఫిర్యాదులు కలక్టరు, జెసిలకు అందజేసారు. ఈ స్పందన కార్యక్రమానికి మొత్తం 1277మంది హాజరై జిల్లా కలక్టర్, జాయింట్ కలక్టర్, జెసి-2, డిఆర్ఓ,బిసి కార్పొరేషన్ ఇడిలకు వినతులు అందజేయగా వాటిని పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేసారు. ఇళ్లస్థలాలు, గృహలు కావాలని, ఉద్యోగాలు, ఉపాధికల్పించాలని పింఛన్లు, రేషన్ కార్డులు, రైతుభరోసా, భూమి తగదాలు, డ్రైనేజీ నిర్మాణం కొరకు అర్జీలను అందజేసారు. ఈ అర్జీల్లో రెవెన్యూ -950, మీసేవా -10, రేషన్ కార్డులకొరకు -13, వైఎస్ ఆర్ భీమా-4, పింఛన్లు - 25, కాకినాడ అర్బన్ హౌసింగ్- 95, ప్రజాసాదికార సర్వే -90, హౌసింగ్ -2, డిఆర్‌డిఏ - 8 రాగా సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం అర్జీలు అందజేసారు.

కాకినాడ అర్బన్ మండలం సూర్యారావు పేట కు చెందిన గరికిన మల్లేసు దివ్యాంగుడు బీచ్ నుదు చిన్న పిల్లల గేమ్స్ హైటమ్స్ ఏర్పాటు కొరకు ఆర్థిక సదుపాయం కల్పించాలని కలక్టర్‌కు అర్జీని అందజేయగా ఈ సమస్యను పరిష్కరించాలని విభిన్నప్రతిభా సంక్షేమ శాఖ ఎడిని ఆదేశించారు.

అదే విధంగా పెదపూడి మండలం పెద్దాడ గ్రామ నివాసిచింతపల్లి సూరిబాబు గత 8సంవత్సరాల నుండి హెచ్ఐవి వ్యాధితో బాధపడుతున్నానని అతనికి ఏ విధమైన పింఛన్ మంజూరు చేయలేదని కలక్టర్ కు అర్జీని అందజేయగా పిడి డిఆర్‌డిఏను సమస్యను పరిష్కరించాలని సూచించారు. తాళ్లరేవు మండలం చిన్నబొడ్డు వెంకటాయపాలెంకు చెందిన కొరంగి అబ్బాయి పూర్వకాలం నుండి అతని స్వాధీనంలో వున్న స్థలాన్ని గ్రామ పెద్దలు తీసుకొని అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఇచ్చియున్నారని ఈ విషయాన్ని పలుమార్లు తాహసిల్దారుకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని కలక్టరుకు ఫిర్యాదు చేయగా సమస్యను విచారణ జరిపి పరిష్కారించవలసినదిగా తాళ్లరేవు తహసిల్ధారను ఆదేశించారు. కాకినాడరూరల్ రమణయ్యపేట కు చెందిన అల్లాడి బేబి ఇంటి నెం.70-5/1-14 లో వారి నివాసానికి దగ్గరలో ఉన్న అపార్టుమెంట్ వారు వారి నివాసం వైపు మురుగునీరు వదిలి వేయడం ద్వారా టైపాయిడ్, డెంగ్యూ మొదలైన ఆనారోగాలకు గురి అవుతున్నామని అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని కలక్టర్ కు ఫిర్యాదును అందజేయగా సమస్యను పరిశీలించి పరిష్కారించవలసిందిగా జిల్లా పంచాయితీ అధికారిని ఆదేశించారు. జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యంగా గతం ఇచ్చిన సదరం సర్టిఫికెట్ పై డిఆర్‌డిఎ వారు పింఛను ఇచ్చేవారని ఇప్పుడు 90శాతం వికలత్వం ఉన్న తాత్కాలిక సర్టిఫికెట్‌కి పింఛన్ రాదని డిఆర్‌డిఏ వారు చెప్పుతున్నారని, అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి చాంద్రమళ్ల రత్నం కలక్టరుకు ఫిర్యాదు అందజేయగా పరిశీలించి పరిష్కారించాలని పిడి డిఆర్‌డిఏను అదేశించారు.

జిల్లాలో పశుసంవర్ధక శాఖ నందు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో 24 మందిడేటా ఎంట్రీ ఆపరేటర్లుగా 2016 సంవత్సరం, 2018 సంవత్సరం నుండి పని చేస్తున్నామని, కొత్తగా ప్రతిభ ఆధారంగా 29మందికి ఏర్పాటు చేయనున్నందున ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కార్పొరేషన్ నందు చేర్చి ఉద్యోగ భద్రత కల్పించవలసిందిగా జెసికి అర్జీని సమర్పించగా పరిశీలించి పరిష్కరించాలని జెడి పశుసంవర్ధక శాఖను ఆదేశించారు. కాకినాడ రూరల్ మండలం నేమాం గ్రామానికి చెందిన రావు విష్ణుమూర్తికి హంసవరంలో ఒక ఎకరం పంట పొలం ఉందని, రైతు భరోసా పథకంలో లబ్ధి అందలేదని, విఆర్‌ఓకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని జెసికి ఫిర్యాదు చేయగా వ్యవసాయశాఖ జెడిని విచారణ జరిపి పరిష్కరించాలని జెసి లక్ష్మీశ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)